



# స్వచ్ఛమైన సత్యాన్ని వెదకుట

సాఫీ–కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్

సాఫీ అనే పేరుకు స్వాహిలి భాషలో "స్వచ్ఛమైనది" అని అర్థం. ఆమె పేరుకు తగినట్లు, సాఫీ స్వచ్ఛమైన ఆలోచనలను ఆలోచించడం, స్వచ్ఛమైన పదాలు మాట్లాడటం మరియు స్వచ్ఛమైన మార్గాల్లో ప్రవర్తించడం ఇష్టపడింది. ముఖ్యంగా ఆమెకు స్వచ్ఛమైన పాటలు పాడటం ఇష్టం.

సాఫీకి యేసు ప్రభువుకు స్తుతి గీతములు పాడటం పట్ల గాఢమైన ప్రేమ ఉంది మరియు కాంగో డెమొక్రాటిక్ రిపబ్లిక్ రాజధాని కిన్షాసా అంతటా ఉన్న వివిధ చర్చిలలో తన స్వరాన్ని పంచుకుంది.

కానీ ఏదో పొరపాటు జరిగింది.

రకరకాల భాషలు మాట్లాడుతూ, ఊపిరితిత్తులు బిగబట్టి బిగ్గరగా ప్రార్థన చేస్తున్న కొంతమంది ప్రజల గుంపును గమనించినప్పుడు, సాఫీకి అసౌకర్యంగా అనిపించింది. వారి ప్రార్థనలో ఏదో లోపించింది. ఆమె ఆరాధిస్తున్న చర్చిలలో స్వచ్ఛమైన సత్యం లేదని ఆమె గ్రహించింది.

స్వచ్ఛమైన సత్యంగలిగిన దేవుని నిజమైన చర్చిని కనుగొనడంలో తనకు సహాయం చేయమని సాఫీ దేవునిని వేడుకొన్నది. ఆ తర్వాత, ఆమె మరికొన్ని చర్చిలకు వెళ్లి అక్కడ దేవునికి స్తుతి కీర్తనలు పాడింది. కానీ ఆమెకు సంతృప్తి కలుగలేదు. చివరికి, ఆమె ఇంకెక్కడా చర్చిలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నది. ఆమె ఇంట్లోనే ఉండి,స్వచ్ఛమైన సత్యంతోకూడిన నిజమైన చర్చిని తనకు చూపించమని దేవునికి ప్రార్థనచేయసాగింది.

చర్చికి వెళ్లే బదులు, సాఫీ ఇంట్లో యూట్యూబ్ ప్రసంగాలు చూడటం మొదలుపెట్టింది. మరియు ఒక రోజు, శేషించిన సంఘము గురించి చేసిన

ప్రసంగాన్ని ఆమె చూసింది. సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చిని శేషించిన సంఘముగా మరియు దేవుని వాక్యాన్ని పూర్తిగా ఆచరించే ఏకైక సంఘమని ప్రసంగీకుడు బోధించడం ఆమె గుర్తించింది.

సాఫీకి ఈ సంఘము పట్ల ఆసక్తిగా కలిగింది. మరియు ఆమె, "నేను ఈ చర్చిని ఎలా కనుగొనగలను?" అని తనను తాను ప్రశ్నించుకున్నది.

ఫేస్‌బుక్ తెరిచి, "సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చి" కొరకు వెదికింది. అలా వెదకడం ఒక అపరిచితుడి ప్రొఫైల్‌కు దారితీసింది. ఆమె ఆ వ్యక్తిని సంప్రదించి అతను సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చి సభ్యుడని తెలుసుకుంది. అతను ఆమెకు తన చర్చి చిరునామా ఇచ్చి సబ్బాతు రోజున చర్చికి రమ్మని సాఫీని ఆహ్వానించాడు.

ఆ ప్రకారమే సబ్బాతు రోజున సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చికి సాఫీ వెళ్ళింది. చర్చిలో ప్రజలు ప్రార్థన చేసే పద్ధతి మరియు బోధించే విధానం ఆమెకు నచ్చింది. అక్కడ అరుపులు, గందరగోళం లేదు. ప్రతికార్యక్రమము క్రమబద్ధంగా మరియు ప్రశాంతంగా ఉంది. "నేను ఉండాలని కోరుకునే ప్రదేశం ఇదే" అని ఆమె అనుకుంది.

ఆమె 8, 9, మరియు 10 సంవత్సరాల వయస్సు గల తన ముగ్గురు పిల్లల కోసం కార్యక్రమాలు కలిగిన చర్చిని కనుగొనాలని ఆమె కోరుకున్నది. సెవెంత్–డే ఎడ్వెంటిస్ట్ చర్చిలో పిల్లలు మరియు యవ్వనస్థుల కోసం సబ్బాతు బడి తరగతులు నిర్వహించబడటం కూడా ఆమెను ఆకట్టుకుంది.

ఆ సబ్బాతు రోజున, చర్చి సభ్యులు సాఫీ ఇంటికి దగ్గరగా ఉన్న మరొక

ఎడ్వెంటిస్ట్ చర్చి గురించి చెప్పారు. కాబట్టి, ఆమె తదుపరి సబ్బాతు రోజున తమ ఇంటికి దగ్గరగా ఉన్న ఎడ్వెంటిస్ట్ చర్చికి వెళ్ళి, ఆ చర్చిలో 35 రోజుల సువార్త కార్యక్రమము ప్రారంభించబడుతుందని తెలుసుకుంది.

ఆమె ప్రతి రోజూ సువార్త సభలకు హాజరయ్యింది. ఈ కార్యక్రమం తన

కోసమే రూపొందించబడినట్లు ఆమెకు అనిపించింది. ఆమె వింటున్నప్పుడు, "దేవా, నేను చాలా కాలం క్రితమే ఇక్కడికి వచ్చి ఉండాల్సింది" అని ఆమె అనుకుంది. సువార్త సభల ముగింపులో, సాఫీ బాప్తిస్మం తీసుకుని ఎడ్వెంటిస్ట్ చర్చిలో చేరింది. ఫేస్‌బుక్‌లో ఆమె మొదట సంప్రదించిన ఎడ్వెంటిస్ట్ వ్యక్తి కూడా చాలా సంతోషంగా ఉన్నాడు!

ఈ రోజు, సాఫీ ఇప్పటికీ స్వచ్ఛమైన ఆలోచనలను ఆలోచించడం, స్వచ్ఛమైన మాటలు మాట్లాడటం మరియు స్వచ్ఛమైన మార్గాల్లో వ్యవహరించడం ఇష్టపడుతుంది. ఆమె ఇప్పటికీ స్వచ్ఛమైన పాటలు పాడటానికి ఇష్టపడుతుంది – మరియు ఆమె ఎడ్వెంటిస్ట్ చర్చిలలో అనేక సబ్బాతులలో పాడటం చూడవచ్చు. దేవుడు తనను తాను కోరుకొనిన స్వచ్ఛమైన సత్యానికి నడిపించడానికి మీడియాను ఉపయోగించాడని ఆమె చెప్పింది. "నేను దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ఆమె చెప్పింది. "ఇదంతా నాకు మీడియాను చూసినందున జరిగింది."

ఈ త్రిమాసంలో ప్రత్యేక మిషన్ ప్రాజెక్టులలో ఒకటి హోప్ ఛానల్, అడ్వెంటిస్ట్ వరల్డ్ రేడియో, సోషల్ మీడియా సువార్తిక కేంద్రం మరియు డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని సాఫీ స్వస్థలమైన కిన్షాసాలో ఫ్రెంచ్ భాషా కాల్ సెంటర్ను కలిగి ఉన్న ఒక కొత్త మీడియా కేంద్రం. ఈ ప్రాజెక్ట్ ద్వారా, కిన్షాసా, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మరియు ఫ్రెంచ్ మాట్లాడే ప్రపంచంలోని అనేక మంది దేవుని స్వచ్ఛమైన సత్యాన్ని తెలుసుకోవడానికి ఆహ్వానించబడతారు. ఈ ముఖ్యమైన ప్రాజెక్టుకు ధారాళంగా కానుకలు సమర్పించినందులకు మీకు కృతజ్ఞతలు.